విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 21, జూన్ 2024

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని రాంకో సిమెంట్ పరిశ్రమ కలవటాల యూనిట్ రెడ్డి నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రాంకో ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి విచ్చేసిన వారికీ వైద్యుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. 100 మందికి వైద్య చికిత్సలు అందించి,నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేస్తే దోమల వృద్ధి తగ్గుతుందన్నారు. రాంకో ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎప్పటికప్పుడు ప్రజలకు చికిత్సలు అందిస్తూ ఉచితంగా మందులు అందిస్తున్నామని తెలిపారు.

రైతులకు నష్టపరిహారం ప్రకటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర-డోన్ : డోన్,ప్యాపిలి మండల రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 2023-24లో రబీసీజన్‌లో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్ర కరువు బృందం నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు మండలాలతో పాటు పడమటి ప్రాంతం ఆయన డోను, ప్యాపిలి మండలాల రైతులు, ఖరీఫ్ సీజన్లో తీవ్రంగా నష్టపోయారు. వారిని కూడా ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్నారు.రైతుల పట్ల ప్రభుత్వాలు ఎలాంటి ప్రేమ ఉందో ఈ కరువు బృందం పర్యటనతో అర్థమవుతుందని,ఏడాది క్రితం రైతులు పంట నష్టపోతే వారిని ఆదుకునేందుకు ఇప్పుడు పర్యటనలు చేసి వారిని ఆదుకునేది ఎప్పుడో చెప్పాలని ఆయన ఏద్దేవా చేశారు. రైతుల పంట పెట్టుబడి కూడా రాక అప్పులు చేసి, అప్పుల పాలై వడ్డీలుచెల్లించలేక, దిక్కుతోచని స్థితిలో వారిని ఆదుకోకుండా! "దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు" అనే సామెత గా ఈ పర్యటన చేసి వారిని, ఏవిధంగా ఆదుకుంటారో అధికారులు చెప్పాలని, ఎంత నష్ట పరిహారం చెల్లిస్తారో? ప్రకటించి రైతుల బ్యాంకు అకౌంట్లో తక్షణమే జమ చేయాలని నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో కూడా నష్టపోయిన పడమటి ప్రాంతమైన తీవ్రమైన కరువు పరిస్థితిలు ఎదుర్కొన్న డోను, ప్యాపిలి మండలాల రైతన్నలు ఆదుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆలోచన చేయాలని ఆయన కోరారు. రైతన్న ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి, ప్రచారాలు మాత్రం ఫుల్లుగా చేసుకుంటున్నారు ఇప్పటికైనా కేంద్ర పర్యటన బృందం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

యువత స్వయంకృషితో ముందుకు సాగాలి మంత్రి ఫరూక్

విశాలాంధ్ర-నంద్యాల: యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో వారి కాళ్లపై వారు నిలబడేలా వారికి నైపుణ్యం ఉన్న వాటిలో ముందుకు సాగాలని న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. స్థానిక పద్మావతి నగర్‌లో రంగా వంశీకృష్ణ ఏర్పాటు చేసిన యూనిక్ అండ్ నైస్ రెస్టారెంట్‌ని న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత నైపుణ్యం ఉన్న వాటిలో ముందుకు వెళ్లడంతో పాటుగా మరి కొందరికి ఉపాధి కల్పించడం మంచి శుభ పరిణామమన్నారు. ఈపోటీ ప్రపంచంలో పోటీ పడుతూ అందరికీ నాణ్యమైన భోజనం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఒక ఉద్దేశంతో పద్మావతి నగర్‌లో రంగా వంశీకృష్ణ యూనిక్ అండ్ నైస్ రెస్టారెంట్ ఏర్పాటు చేశారన్నారు. హైదరాబాద్ లాంటి మహానగరాలతో పోటీ పడేవిధంగా ఈ రెస్టారెంటును నంద్యాల ప్రజలకు అందిబాటులో తీసుకోరావడం అబినందనీయమన్నారు. టీడీపీయువ నాయకుడు ఫిరోజ్, ఫయాజ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ శ్యామసుందర్ లాల్, డా.మధు తదితరులు పాల్గొన్నారు

రెవిన్యూ శాఖ కీలకమైనది

విశాలాంధ్ర -డోన్ : అన్ని ప్రభుత్వ శాఖల్లో కెల్లా రెవిన్యూ శాఖ కీలకమైనదని డోన్ తహసీల్దార్ మాధవ కృష్ణ రెడ్డి,డిప్యుటీ తహసీల్దార్ సత్య డీప్ లు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 'రెవెన్యూడే' నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రెవిన్యూ జారీ చేయు సేవలు అనేకం ఉనాయని, జననం నుండి మరణం తర్వాత కూడా అనేక స్థాయిల్లో అనేక రకాలుగా సేవలు అందించడమే కాకుండా ఎన్నో రకాల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేది కేవలం రెవిన్యూ శాఖ మాత్రమే అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే శాఖ కూడా రెవిన్యూ శాఖ అన్నారు.

మద్దమ్మ మృతి తీరని లోటు

విశాలాంధ్ర-డోన్: మద్దమ్మ మృతి ఆకుటుంబానికి తీరనిలోటని సీపీఐ జిల్లాకార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్యలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు వాసు తల్లి మద్దమ్మ ఆకాల మరణంతో బుధవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు గురువారం మండల పరిధిలోని ఎద్దుపెంట గ్రామం లో నిర్వహించారు. అంత్యక్రియల్లో ఎన్.రంగనాయుడు, పి.సుంకయ్య, సీపీఐ పట్టణకార్యదర్శి బి.నారాయణ, సీపీఐ మండల సహాయ కార్య దర్శి వరదరాజు పాల్గొన్నారు.

వర్షాభావంతో నష్టపోయిన రైతన్నలను ఆదుకోండి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: గతేడాది తీవ్రవర్షాభావ పరిస్థితుల కారణంగా రబీ సీజన్లో సాగు చేసిన పంటలన్ని ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని కేంద్ర బృంద సభ్యులతో రైతులు కోరారు.గురువారం మండలంలోని హరివరం గ్రామాన్ని కేంద్ర బృందం సభ్యులు చిన్మయగార్మెట్, ఆశీస్ పాండే, అరవింద కుమార్ సోనీ, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలు సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ముందుగా మండల పరిధిలో రబీ సీజన్లో సాగు చేసి వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నష్టపోయిన పంటల ఫోటో ఎగ్జిబిషన్ వారు పరిశీలించారు. రైతులు తరిగోపుల ప్రసాద్ రెడ్డి, పల్లె మహేశ్వర రెడ్డి, కూదాల నారాయణరెడ్డి, మరి కొంతమంది రైతులు మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్లో జిల్లాలోనే అత్యధికంగా శనగ పంట సాగు చేయడం జరిగిందన్నారు. సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండు దశకు చేరుకుని దిగుబడులు తగ్గాయి, కనీసం పెట్టుబడులు కూడా రాక నష్టపోయామని బృందానికి వివరించారు. పశువులకు కూడా పశుగ్రాసం దొరకని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఖరీఫ్ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు గత ప్రభుత్వం పరిహారం అందించింది, ప్రస్తుత ప్రభుత్వం, అధికశాతం పరిహారమందేలా ప్రభుత్వానికి నివేదించి రైతులను ఆదుకోవా లని కోరారు. కేంద్ర బృందం మాట్లాడుతూ రైతులు చెప్పిన ప్రతి విషయాన్ని నోట్ చేసుకున్నామని, తమ వంతు నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామని వారు స్పష్టం చేశారు. కోవెలకుంట్ల ఏడి.సుధాకర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండలంలో 7,661 ఎకరాలలో పప్పు శనగ సాగు చేసి 6512 మంది రైతులు నష్టపోయినట్లు ప్రభుత్వానికి కూడా ఇప్పటికే నివేదికలు పంపమన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగరాజు, ఏపీడి సాంబశివరావు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, ఉయ్యాలవాడ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సిద్దాపురం ఎత్తిపోతల పథకంను సందర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : ఐదేళ్ల వైసీపీ పాలనలో అస్తవ్యస్తమైన ప్రాజెక్ట్‌ను చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బుడ్డా రాజన్న రైతుల కోసం ఎంతో ప్రేమతో కట్టుకున్న ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడరు కనీసం తూముకు గ్రీస్ కూడా ఇవ్వని దౌర్భాగ్య ప్రభుత్వం వైసిపి, అందుకే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు, కట్ట పటిష్ఠం, విద్యుత్ సరఫరా, పిల్ల కాలువల నిర్మాణం తదితర అంశాలపై తెలుగుగంగ అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే బుడ్డా సమగ్ర నివేదిక అందించాలని అధికారులు ఆదేశింశారు. టీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

ముగిసిన పంచాయతీ వేలం పాటలు

విశాలాంధ్ర-ప్యాపిలి : మండల కేంద్రమైన ప్యాపిలిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్డీ బాలకృష్ణ పంచాయతీ కార్యదర్శి శివ, సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచు భువనేశ్వర్ రెడ్డి సమక్షంలో గ్రామపంచాయతీ వేలంపాట గురువార నిర్వహించారు.ఈసందర్భంగా ఈవో ఆర్డీ బాలకృష్ణ మాట్లాడుతూ లారీ యజమానులు కోర్టు నుంచి సుంకం వసులు చేయకూడదని వారు ఉత్తర్వులు ఉన్నాయని వేలంపాట పాడేవారు వీటిని దృష్టిలో పెట్టుకొని పాడాలని అంతే కాకుండా వేలంపాట కేవలం 9 నెలలు మాత్రమే జులై నుంచి మార్చి వరకు ఉన్నదని ఆయన తెలిపారు. ఈవేలం పాటలకు నాగేంద్ర, కొంగనపల్లె మధు, సాయిశేఖర్, రఘు, వీరు గ్రామ పంచాయతీ రూ.6.81 లక్షలు వేలం పెట్టగా ఈ వేలంపాటలో కొంగనపల్లె మధు రూ.8.41 లక్ష లకు పాటపాడి దక్కించుకున్నారు. పంచాయతీకి సంబంధించి సంతమార్కెట్, బస్టాండు, దిన మా ర్కెట్, కబేలాకు వీరు వసూలు చేసుకోవచ్చయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చెన్నుడు, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి ముగ్గురు కౌన్సిలర్లు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 26 వ వార్డు కౌన్సిలర్ మహబూబ్‌బాష, 13వవార్డు కౌన్సిలర్ మునగాల సంజీవ, 8వవార్డు కౌన్సిలర్ సోముల మధుసూదన్ రెడ్డి వీరితో పాటు గుత్తిరంగయ్య, తలారి శ్రీను, నగరం రాజు వైసీపీ పార్టీనీ వీడి తెలుగుదేశం పార్టీలో భార్గవ్ రామ్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి తాలూకా టిడిపి యువ నాయకులు భార్గవ్ రామ్ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ తమను నమ్మి పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ భాష ఉన్నారు.

ఎమ్మెల్యే అఖిలప్రియను కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను గురువారం ఆమె స్వగృహం లో ప్రముఖ సీనియర్ న్యాయవాదిశివరామిరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ న్యాయవాది శివరామిరెడ్డి లీగల్ అడ్వైజర్ గా అఖిలప్రియ తండ్రి భూమా నాగిరెడ్డి తల్లి శోభనాగిరెడ్డి హయాం నుంచి ఉన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాదాపీర్, నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్, రామచంద్ర యాదవ్, శ్రీనివాసులు శెట్టి, గుర్రెడ్డి, బాబాసాహెబ్, చిట్టి బాబు తదితరులు ఉన్నారు.

నందమూరి నగర్ అభివృద్ధిపై దృష్టి సారించండి సీపీఐ

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ అభివృద్ధిపై మంత్రి ఎన్ ఎండి ఫరూక్ దృష్టి సారించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్ ఎం డి ఫరూక్ గెలుపొంది మంత్రిగా ఎన్నికైనందుకు సిపిఐ తరఫున అభినందనలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. నందమూరి నగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ఇంతవరకు అభివృద్ధికినోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతమంది ఎమ్మెల్యేలు వచ్చినా ఈ ప్రాంతానికి కౌన్సిలర్లు ఎన్నిక కాబడ్డ ఇప్పటికీ నందమూరి నగర్ లో మౌలిక వసతులు లేక ఇక్కడి ప్రజలు దోమలతో, విష పురుగులతో, సిసి రోడ్లు లేక డ్రైనేజీలు లేక సరైన వీధి దీపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. 1988, 1995 మధ్యలో రెండుసార్లు గుడిసెలు అగ్నికి ఆహుతి అయి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు అన్నారు. అప్పటి టిడిపి ప్రభుత్వంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నందమూరి నగర్ ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో నివాసాలకు స్థలాలు కేటాయించి కొంతవరకు హౌసింగ్ ద్వారా ఇల్లు కట్టడం కూడా జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు జనాభా పెరుగుతుంది కానీ మౌలిక వసతులు జరగడం లేదు అప్పటి నుండి ఇప్పటి వరకు దళారుల చేతిలో నుండి కొన్ని ప్లాట్లు చేతులు మారుతున్నాయి కానీఇల్లు కట్టించుకోవడం లేదు ఆ ఖాళీ స్థలాలలో కంప చెట్లు, ముళ్ళ పొదలు వర్షపు నీరు తో ఆ ప్రాంతవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు మరలా మీరు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కావడం జరిగింది అప్పటి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరు ఆకాలనీకి పెట్టడం జరిగింది. ఆ నాయకుని పేరు నిలవాలంటే వెంటనే మీరు ప్రాంతంపై దృష్టి పెట్టి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు అన్ని మౌలిక వసతులు కల్పించి ఈ ప్రాంత వాసులను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా విజ్ఞప్తి చేస్తున్నామని ప్రసాద్ తెలిపారు.

గతేడాది రబీ కరువు పరిస్థితిపై కేంద్ర కరువు బృందం సమీక్ష

విశాలాంధ్ర-నంద్యాల: 2023-24 రబీ సీజన్ లో ఏర్పడిన కరువు పరిస్థితులు జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు కేంద్ర కరువు బృందానికి వివరించారు. గురువా రం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కరువు పరిస్థితుల అధ్యయనంపై కేంద్ర కరువు బృందం వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో సమీక్ష నిర్వహించా రు. ఈసందర్భంగా కరువు పరిస్థితులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలె క్టర్ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సభ్యులు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండేచర్ డైరెక్టర్ చిన్మయ పుండ్లిక్ రావుగాట్మేర్ (ఐఏఎస్), తాగునీరు, పారిశుద్ధ్యశాఖ డిప్యూటీ అడ్వైజర్ (పీహెచ్ఈ) ఆషిస్ పాండే, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ అరవింద కుమార్ సోనిలకువివరించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ,వ్యవసాయ అనుబం ధ శాఖల అధికారులు, తదితరులు ఈ స మావేశంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్ట ర్ మాట్లాడుతూ జిల్లాలో 2023-24 రబీకి సంబంధించి 13 మండలాలు కరువు మం డలాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. 33 శాతం మించి అధిక పంట నష్టం 59,207 హెక్టార్లలో పప్పు సెనగ, మిను ము, కంది,పొగాకు, జొన్న మొక్కజొన్న తది తర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పంట సాగు చేసిన 58, 011మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని కలెక్టర్ వివరించా రు. 2023-24కు సంబంధించి అక్టోబర్ నుంచి మే నెల వరకు మైనస్ 21.14 శాతవర్షపాతం తక్కువగా నమోదు అయిందన్నారు. భూగర్భ జలాలకు సంబం ధించి 2023 మే నెలలో 6.84 మీటర్ల లోతులో ఉండగా, నవంబర్ నాటికి 7.01 మీటర్లకు, మే 2024 నాటికి 11.42 మీ లోతుకు వెళ్లాయని కలెక్టర్ వెల్లడించారు. భూగర్భ జలాలు ఎండిపోవడం కారణంగా నీటి వనరులు లేక టాంకర్ల ద్వారా నీటిని రవాణా చేశామన్నారు. రబీ 2023-24లో తీవ్రమైన కరువు పరిస్థితుల కారణంగా జిల్లాలో 58,011 మంది రైతులకు సంబంధిం చి 59,207 హెక్టార్లకు ఎన్.డి.ఆర్.ఎఫ్ నిబంధనల ప్రకారం 57.30 కోట్లు ఇన్పుట్ సబ్సిడీకి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా పశు సంవర్ధక శాఖ, అర్బన్ వాటర్ సప్లై నష్టం వివరాలను పూర్తిగా తెలియజేశారు. ఉపాధి హామీ కింద వందరోజుల పని దినాల కల్ప న, అదనంగా 50 రోజుల పనుల కల్పన, తదితర అంశాలు వివరించారు. ఈ సందర్భంగా ఇంటర్ మినిస్టీరి యల్ సెంట్రల్ టీం అధికారులు మా ట్లాడుతూ కరువు పరిస్థితులను క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి తయారు చేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. రబీ 20 23-24లో కరువు పరిస్థితిపై ఆరా తీస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా సాగు నీటి వివరాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎంతమంది 100 రోజుల పని పూర్తి చేసుకున్నారు, ఐదేళ్లలో 100 రోజుల పని పూర్తి చేసిన మండలాలు ఎన్ని ఉన్నాయి, ఉపాధి హామీ కింద అదనంగా మరో 50 రోజుల పని దినాలు ఎక్కడెక్కడ కావాలని అడుగుతున్నారు. గత ఏడాది వేజ్ ఎంప్లాయిమెంట్, క్రాఫ్ కటింగ్ ఎక్సురిమెంట్, పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యానశాఖాధికారి నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ఈ మనోహర్, భూగర్భ జలశాఖ డిడి రఘురాం, డీఆర్వో మల్లి కార్జునరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ వెంకట రమణయ్య, డ్వామా పీడీలు పాల్గొన్నారు.

కేంద్ర కరువు బృందం నందికొట్కూరు కరువు పరిస్థితులపై పరిశీలించాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు: కేంద్ర కరువు బృందం పర్యటనలో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గ మండలాల కరువు పరి స్థితిని గమనించి పరిశీలించాలని సీపీఐ అ నుబంధ ఏపీరైతు సంఘం జిల్లా నాయకు లు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నందికొట్కూరు అగ్రికల్చర్ కార్యాలయం ముందు రైతు సంఘం నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్లో నియోజకవర్గంలో వర్షాలు అరకొర రవడినందువల్ల మొక్కజొన్న, పత్తి, మిరప ,మినుము, కొర్ర, కంది, ఉల్లి, పొగాకు ,వేరుసెనగ , సెనగ తదితర వంటలు పంట దిగుబడి సరిగ్గా లేక ఎండి పోవడం జరిగిందన్నారు. పత్తి పంట నకిలీ విత్తనాల వల్ల పూర్తిగా నష్టం వాటిల్లిందని మొక్కజొన్న ఎకరాకు రెండు మూడు క్వింటాళ్లు కూడా రాలేదని మిరప తెగులు సోకి వర్షాలు లేక ఉల్లి రెండు పంటలు పూర్తిగా నష్టం వాటిలిందన్నారు. కంది కొర్ర తేమ శాతం లేకపోవడంతో పంటలు ఎండిపోవడం జరిగిందన్నారు. దీనికి తోడు పండ్ల తోటలో నీరు లేక పంటలు పండలేదన్నారు. ఇంత నష్టం జరిగినా ప్రభుత్వ అధికారులు జూన్ మాసంలో కురిసిన వర్షాన్ని రైన్ ఫాల్స్ ఆధారంగా కరువు మండలాలు తీసుకోవడంతో నందికొట్కూరు తాలూకాలో మిడుతూరు పగిడాల మండలాలుమాత్రమే కరువు మండలాలుగా ప్రకటించారని మిగతా మండలాల్లో కరువు విలయతాండవం ఆడుతున్న కేసీ కెనాల్, ఎత్తిపోతల పథకాలు ఉన్నా కానీ సరైన సమయంలో కాలువలకు నీరు రాకపోవడంతో రైతుల పంటలు ఎండిపోవడం జరిగిందన్నారు. ఇంత నష్టం వాటిల్లిన రైతులకు కరువు మండలాలు ప్రకటించకపోవడంతో రైతులు నష్టపోవడం జరిగిందని, ఇప్పటికైనా కేంద్ర కరువు బృందం నంద్యాల జిల్లాకు కరువు పరిశీలనకు వచ్చిందని జిల్లా కలెక్టర్ జె డి ఏ స్థానిక ఎంపీ ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కరువు మండలాలను ప్రకటించే విధంగా కరువు వల్ల నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోపి శివరాముడు కట్టపోగు సోమన్న శేఖర్ భరత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బాలికల అభ్యున్నతికి ఉన్నత చదువులు చదివించాలి

విశాలాంధ్ర -ఆళ్లగడ్డ : తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో లింగ వివక్షతను వీడి బాలికలను ఉన్నత చదువులు చదివించాలని నంద్యాల జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో గల పడకండ్ల గ్రామంలోని ఒకటి, రెండు, మూడు, నాలుగు అంగన్వాడి సెంటర్లలో సూపర్వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో బాల సభ, అంగన్వాడీ బాట, తల్లుల సమావేశం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు కలిసి బాలసభ.. అంగన్వాడి బాట బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిపి పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు కుర్చీలలో కూర్చోబెట్టి లింగ వివక్షత, చదువు ప్రాముఖ్యత, విద్యార్థుల సమస్యలు తదితర వాటిపై డిబేట్ నిర్వహించారు. చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి తల్లిదండ్రులు లింగ వివక్షత విడనాడి బాల బాలికలకు సమానంగా విద్యాబోధన కలిగించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడికి వచ్చే గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య%శీ% పై అవగాహన కల్పించారు. చదువు యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. అలాగే విద్యార్థుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోతో పాటు అంగన్వాడి కార్యకర్తలు తిరుపతమ్మ, నాగేంద్రమ్మ, సాలమ్మ , సుజాత, ఉమా తదితరులు పాల్గొన్నారు.

రూ.3 లక్షల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల కేంద్రమైన చాగలమర్రిలోని శ్రీ లక్ష్మి పద్మావతి,న్యూ ఎస్‌వి ఏజెన్సీస్,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో బిలుస్తకాలు, స్టాక్ ను పరిశీలించారు.శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణం నందు తనిఖీలో సరైన 'ఓ'ఫారం లు లేని 3 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలను 7 రోజుల పాటు నిలుపుదల చేయడం జరిగిందని ఏఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డీలర్ తమ దగ్గర నిల్వ ఉంచిన ఎరువులు, పురుగు మందులు,విత్తనాలకు తప్పకుండా సరైన బిల్లులు లేకపోయినా లేదా నకిలి అని తేలిన వారిపై చట్ట పరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల

విశాలాంధ్ర- ప్యాపిలి : పట్టణంలో పెద్ద పూజర్ల రోడ్డు నందు ఏర్పాట చేసిన ప్రైవేటు పాఠశాల శ్రీ వెంకటేశ్వర యూపీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను గురువారం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని విద్యార్థులు మంచి చదువులు చదువుకోవాలని వారి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఆయన అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత చదవులు చదివించాలని ఆయన కోరారు. అనంతరం టిడిపి నాయకుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి స్వగృహానికి వెళ్లారు. ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మధు, డైరెక్టర్ దస్తగిరి, టిడిపి నాయకులు తొప్పిల. శ్రీనివాసులు, గండికోట రామ్మోహన్, నాగేంద్ర, ఖాజాపీర ,గండికోట పెద్ద రామాంజనేయులు, కోంగనపల్లె. మధు, ప్రతాపరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-చాగలమర్రి : ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల ఎలాంటి రోగాలు రాకుండా సంపూర్ణ ఆరోగ్యం తో ఉంటామని ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టరు నిర్మల అన్నారు. గురువారం స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ యోగాదినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిడి నిర్మల మాట్లాడుతూ యోగాతో దీర్ఘకాలిక రోగాలు కూడా నయమవుతాయన్నారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా గంట పాటు యోగా చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపురావడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు రజిత, సౌమ్యలు చేసిన యోగాసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీడీపీవో తేజస్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, సూపర్వైజర్ సుశీల,హెల్త్‌ఎడ్యుకేటర్ వెంకటమ్మ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రిని కలసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్‌శాఖమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , తాలూకా టీడీపీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యత్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యలు పరిష్కరించి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని పవన్ కల్యాణ్ భూమా అఖిలప్రియ కి భరోసా ఇచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలో 340 మంది ప్రవేశం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలో ఈనెల 13వ తేదీపాఠశాలలు పునఃప్రారంభం కాగా ఇప్పటివరకు ఆయా పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు కొత్తగా 340 మంది విద్యార్థులు చేరినట్లు ఎంఈఓ వీరప్రతాప్‌రెడ్డి గురువారం తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న ఐదేళ్లు నిండిన చిన్నారులు ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో 100 మంది చేరారన్నారు. 6వ తరగతి ప్రవేశం కోసం 240 మంది అడ్మిషన్లు రాగా, హరివరం, మాయలూరు, కొండపల్లే, ఉయ్యాలవాడ, బోడెమ్మనూరు ఉన్నత పాఠశాలలతో పాటు స్థానిక మోడల్ స్కూల్లో చేరినట్లు వెల్లడించారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు కూడా అందజేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే బుడ్డను కలిసిన కాతా

విశాలాంధ్ర-మిడుతూరు: శ్రీశైలంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని నందికొట్కూరు నియోజవర్గ పరిధిలోని మిడుతూరు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి గురువారం కలిశారు. వెలుగోడు మండలంలోని ఎమ్మెల్యే స్వగ్రామం వేల్పనూరులో ఆయన నివాసం వద్ద ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజవర్గాలతో పాటు ఎంపీ నీ సైతం టిడిపి పార్టీ కైవసం చేసుకోవడంతో ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుందని కాతా తెలిపారు . ఆయనతోపాటు కాతా విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు ఈపనగాండ్ల బాల మధుసూధన్ రావు, S/0 ద్ద మద్దిలేటి, R/0 H.No: 8-256/1,H type సిమెంట్ నగర్ (v) , బేతంచర్ల (M) నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్.
నేను మా ఊరి నుండి మోటారు బైక్ పై బేతంచర్లకు జీరాక్స్ చేయించుకోవడానికి వెళ్లే క్రమంలో మార్గ మధ్యంలో నాఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబరు - V 770 3850 కూడా పోయింది. కావున ఎవరికైనా దొరికినా కింద తెలిపిన ఫోన్ నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరు చున్నాను.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 82475 60404

క్యాన్సర్ ను మొదట్లో గుర్తిస్తే ప్రాణాపాయం తప్పినట్లే

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: క్యాన్సర్ ప్రాణాంతకమైన దానిని మొదట గుర్తించి, సకాలంలో వైద్యం అందిస్తే బయట పడేందుకు అవకాశం ఉంటుందని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారిణి హేమలత తెలిపారు. గురువారంకర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో జరుగు చున్న క్యాన్సర్ స్క్రీనింగ్ 2వ బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్యాన్సర్ ను తొలి దశలో గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుందని, చాలామంది చివరి దశలో గుర్తించి తమ జీవితాన్ని కోల్పోతున్నారని ఆమె చెప్పారు.నోటి శుభ్రత లేకపోవడం, పొగాకు ఉత్పత్తులు, బీడీ చుట్ట,గుట్కాలను నమలను సిగరెట్లు కాల్చడము, మద్యం సేవించడం వంటి కారణంగా క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు క్యాన్సర్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఇక్కడ శిక్షణ పొందిన వారు స్క్రీనింగ్ పక్కగా నిర్వహించాలని కోరారు. డా.తులసి మాట్లాడుతూ క్యాన్సర్ తొలి దశలో విపరీతమైన అలసట. ఆకలి తగ్గడం. ఎటువంటి కారణము లేకుండా బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది,ఏ కారణం లేకుండా నొప్పి,వికారం వాంతులు, పుట్టుమచ్చల మార్పులు, పుండ్లు నయం కాకపోవడం, దృష్టి వినికిడి సమస్యలు.,దగ్గు మలబద్ధకం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి,మూత్రంలో రక్తం రావడం,రొమ్ము లేదా శరీరంలోని ఇతరభాగంలో గట్టి పడడం వంటి సాధారణ లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. వీటిని గమనించి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. .కార్యక్రమంలో.డాక్టర్ సాహిత్య జయరామ్, డాక్టర్ రజిత, డాక్టర్ మంజుష, ప్రివెంటివ్ ఆంకాలజీ మోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, సామాజిక ఆరోగ్య అధికారులు. ఆరోగ్య కార్యకర్తలు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ప్రొజెక్షనిస్టు ఖలీల్ పాల్గొన్నారు.

ఏరువాక పౌర్ణమి... రైతుల పండుగ-సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-ఆస్పరి : నాగరికత ఎంత ముందుకు సాగిన నాగలి లేనిదే పని జరగదు.. రైతు లేనిదే పూట గడవదని అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోనే బిల్లేకల్లు గ్రామంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఏరువాక పౌర్ణమి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎద్దులను రైతులు అందంగా అలంకరించి పూజలు చేసి పొలాలకు తీసుకెళ్లారు. పొలాల్లో భూమి పూజ నిర్వహించి, నాగలితో పొలాల్లో దుక్కిదున్ని పంటలు వేసేందుకు శుభారంభం పలికారు. ఎద్దులకు పూజలు చేసి వ్యవసాయ పనులను సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య చేతులమీదుగా ప్రారంభించారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి రంగన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రైతులంతా ఆనందంగా ఉండాలని కోరుతూ ఏరువాక పౌర్ణమి మహోత్సవ కార్యక్రమాన్ని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాగలి కదలనిదే నాగరికతకు అర్థం ఉండదని, రైతు లేనిదే రాజ్యంలేదని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పనిచేస్తుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోన, రాష్ట్రంలోనా ప్రజా వ్యతిరేక విధానాల అమలు, రైతు వేధింపులకు పాల్పడిన పాలక ప్రభుత్వాలు నేడు గడ్డు రోజులను ఎదుర్కొన్నాయని గుర్తు చేశారు. రైతులకు సబ్సిడీ కింద వ్యవసాయ యంత్ర పరికరాలను 90 శాతం సబ్సిడీకే ఇవ్వాలని, రైతు రుణాలు మాఫీ చేసి కేరళ తరహాలో రైతు రుణ ఉపశమనం చట్టం చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడొద్దని, నిరంతర పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. గ్రామాలవారీగా రైతులను సంఘటితం చేసి పోరాటంలో భాగస్వామ్యం చేస్తామన్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం మండల సీనియర్ నాయకులు ఆంజనేయ, ఉరుకుందప్ప, లక్ష్మన్న, హనుమంతు, రైతు సంఘం మండల అధ్యక్షులు బడేసాబ్, ఆంజనేయ, రామాంజిని, సిపిఐ నాయకులు నాగేష్, హేమంత్, రామాంజిని, హనుమంతు ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్, షఫీ, హరి, రామచంద్రలు పాల్గొన్నారు.

మంచినీటి సద్వినియోగంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు విద్యార్థి విద్యార్థినీయులకు మంచినీటి సద్వినియోగం పైఇన్చార్జి ఈఓఆర్డీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవ్ మంచినీరు కార్యక్రమంలో భాగంగా గురువారం చిప్పగిరి మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులలకు మంచినీరు సద్వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని నీటిని వృధా చేయకుండా పొదుపుగా ఉపయోగించుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థి విద్యార్థినిలకు తెలియజేశారు. అనంతరం మంచినీరు సద్వినియోగంపై విద్యార్థి విద్యార్థినీయులకు వక్తృత్వ పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

గుడి కంబాలి వద్ద ఇసుక డంపు సీజ్

విశాలాంధ్ర -జిల్లా పరిషత్తు : కర్నూలు జిల్లా, కౌతాల మండల పరిధిలోని గుడికంబాలి దగ్గర ఉన్న ఇసుక డంపును సీజ్ చేయడం జరిగిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు.గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మైండ్స్ డిపార్టు మెంటు శబ్ అధికారులు స్థానిక తహసీల్దారు సిబ్బంది పోలీస్ సిబ్బంది పంచాయతీ సెక్రటరీ సమక్షంలో గుర్తించడం జరిగిందన్నారు. 29,700 క్యూబిక్ మీటర్లు టన్నలు వచ్చిందన్నారు.ఈ డంపును స్వాధీనం చేసుకోవడం జరిగిందని గతంలో ప్రతిమ కనెక్షన్ వాళ్లు డంపును నిర్వహించే వాళ్ళు వాళ్ల ఆ డబ్బును ఈనెల 2న వదలు వెళ్లడం జరిగిందని వివరంచారు. డంపును మేము స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆడంపును తగురక్షణ కోసం స్థానిక పంచాయతీ వారికి రెవెన్యూ శాఖ వారికి పోలీసులకు ఎవ్వరు దొంగిలించకుండా చూడమని తెలపడం జరిగిందని పంచనామ నిర్వహించి స్టాకును సీజ్ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అవసరాలకు పనులకు ఇసుక అవసరమైతే ప్రభుత్వానికి చెల్లించవలసిన అన్ని పన్నులు వసూలు చేసి ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు ఈ తనిఖీలు గనుల శాఖకు చెందిన రాయల్టీ ఇన్స్పెక్టర్ మురహరి దిలీప్ సబ్ ఆదోని సిఐ స్థానిక పోలీసులు రెవెన్యూ సిబ్బంది పంచాయితీ సెక్రటరీ గుడికంబాలి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని ఉద్యానవనానికి అనుసంధానం చేయడం తగదు

విశాలాంధ్ర-పత్తికొండ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఉద్యానవన పంటలకు అనుసంధానం చేస్తూ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తొలి సంతకం చేయడం సరైంది కాదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వీరశేఖర్, కె.వి.నారాయణలు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2005 చట్టం ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనుల్లేని కాలంలో గ్రామీణ పేదలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా, గ్రామాలలోనే ఉంటూ పనులు చేసుకునే విధంగా చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. వ్యవసాయానికి అనుసంధానం చేయడంతో ఉపాధి హామీ పథకాన్ని పేదలకు దూరం చేయడమేనని విమర్శించారు. ఉద్యానవన పంటలు అధిక లాభాలను పొందేవారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్ను రాయితీ కోసం పండ్ల తోటలు సాగు చేస్తారని, అలాంటివారికి ఉపాధి హామీ పనుల ద్వారా సహకారం అందించాలనుకోవడం సరైంది కాదని, ఇప్పటికైనా పునరాలోచించి, నిపుణుల సలహాలు తీసుకొని ఉపాధి హామీ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.

దెబ్బతిన్న మంచినీటి పైపులైన్.. నీటికోసం తప్పని పాట్లు



విశాలాంధ్ర-హొలగుంద : హొల గుంద సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి గ్రామంలో రోజు సరఫరాచేసే మంచినీటి పైప్లైన్ గురువారం పగిలిపోవడంతో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. ఫిల్టర్ బెడ్ కు ఎస్ ఎస్సి ట్యాంక్ నుండి నీటి సరఫరా కాకపోవడంతో ప్రజ లు ఫిల్టర్ బెడ్ వద్దకు వెళ్లి మంచి నీటిని బిందెల ద్వారా ఎత్తుకు వెళ్లారు ఫిల్టర్ బెడ్ల నీరు అడుగంటడంతో ప్రమాదమని తెలిసిన ప్రజలు మంచినీటిని తీసుకుని వెళ్లారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం వీడి మంచినీటి పైప్ లైన్ను వెంటనే మరమ్మతు చేసి గ్రామంలో మంచినీటి సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు.

జిల్లాస్థాయి క్రీడాపోటీల్లో రవీంద్ర విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: జిల్లా స్థాయిలో కర్నూలు ఒలంపిక్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-12, 14,17 విభాగాల్లో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో ర వీంద్ర పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు. గురువారం స్థానిక అబాస్ నగర్ లోని రవీంద్ర విద్యానికేతన్ స్కూల్ నందు విద్యార్థుల అభినందన కార్యక్రమం జరిగింది.అండర్ 17 బాలికల విభాగంలో రవీంద్ర బాలికల పాఠశాల వాలీబాల్ నందు గోల్డ్ మెడల్,అండర్ 12 విభాగంలో యోగా పోటీలలో సీ. సాకేత్(5వ తరగతి) సి.లిఖిత్ (7వ తరగతి) గోల్డ్ మెడల్స్,అండర్ 14 విభాగంలో చెస్ పోటీల్లో (8వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించడం ఆనందంగా ఉందని రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఇదేవిధంగా వారు అహర్నిశలు కష్టపడితే ఉన్నత శిఖరాలకు ఎదగగలరని, రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. యోగాని రోజువారి దినచర్యలో చేర్చుకోవడం వలన సగటు మనిషి మానసికంగా బలంగా ఉండగలరని చెప్పుకొచ్చారు.ఈ అభినందన సభలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కార్యవర్గం సమావేశంలో నాయకుల వెల్లడి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ప్రభుత్వం విలేకర్ల సమస్యలు పరిష్కరించాలని కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణం లో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) కర్నూలు జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షులు ఈ. నాగరాజు గౌడ్,ప్రధానకార్యదర్శి శ్రీనివాస గౌడ్,ఐ జె యు జాతీయ సమితి సభ్యులు గోరంట్ల కొండప్ప,నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు హరికిషన్,కోశాధికారి అంజి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, జిల్లా వైస్ ప్రసిడెంట్ జాలవాడి భాష, నూర్బాష, చాంద్ భాషా ఆధ్వర్యం లో ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షలు బి.శ్రీనివాసనాయుడు, పట్టణ అధ్యక్షలు జిబి పరమేశ్వర, కార్యదర్శులు చిన్నాకుల నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. ఈరన్న, కోశాధికారి అశోక్అవుల్రశ్రీనివాసులు పాల్గొని ఏర్పాటు చేసిన సమావేశం లో ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు పేర్కొన్నారు.ఈ సంధర్భంగా గత కార్యక్రమాల సమీక్ష, సభ్యత్వం నమోదు,డైరీ యాడ్స్ క్లియర్ చేయడం, సంక్షేమ నిధి, తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఏపీయూడబ్ల్యూజే నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, నూతనంగా ఏర్పాటు చేసిన టీడిపి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు తాము ఎన్నికల్లో మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం జర్నలిస్టులకి ఇళ్ళ స్థలాలు, పక్కా ఇళ్ళ నిర్మాణం చేపడతామని,అలాగే అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలని,హెల్త్ కార్డులు, కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్టుల పిల్లల అందరికి వందశాతం ఉచిత విద్య అందించాలని తెలిపారు. కనుక జర్నలిస్టుల సమస్యలను తక్షణమే స్పందించి పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: బస్సు సర్వీసును పునరుద్ధరించాలని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం బిజెపి నాయకులు ఆర్టీసీ డిపో ఇన్చార్జి మేనేజర్ కె.వి.ఆర్ రెడ్డి కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటల తర్వాత కర్నూలు నుండి పత్తికొండకు బయలుదేరే బస్సు సర్వీసును నిలిపివేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సు సర్వీసును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పత్తికొండ నుండి గుత్తి వెళ్లేందుకు కాలం చెల్లినబస్సు సర్వీసులు నడవడం వలన మధ్యలోనే ఆగిపోతున్నాయని, ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సు సర్వీసులను నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పూనా మల్లికార్జున, బ్రహ్మయ్య, నాగేష్, రామాంజనేయులు, కరణం నరేష్, లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఆస్పరి: ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి జన్మదిన వేడుకలు గురువారం టీడీపీ యువ నాయకులు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మారెమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీపార్క్లో బర్త్ డే కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేష్, ముత్యాల రెడ్డి, నారాయణ, ప్రసాద్రెడ్డిలు మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడంతోపాటు హెరి టేజ్ సంస్థను విజయపథంలో నడిపి వ్యాపార రంగంలో మహిళలకు ఆదర్శంగా నారా భువనేశ్వరి నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, నాగన్న, ఈశ్వర్, టీడీపీ యూత్ నాయకులు నాగేంద్ర, మహేష్, రంగాస్వామి, మారేశ్, రాజు, రవి, జనసేనా నాయకులు వీరేష్, అనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించడంలోనే కీలక పాత్ర పోషించేది రెవెన్యూ వ్యవస్థనే

విశాలాంధ్ర-ఆదోని : ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలకమైనదని ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది, సబ్ కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం మునుపు నుండే రెవెన్యూ శాఖ పుట్టుకొచ్చింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి కార్యక్రమానికి రెవెన్యూ శాఖతో ప్రతి వ్యక్తికి పుట్టుక నుండి మరణం వరకు రెవెన్యూ శాఖతో అనుసంధానం కలిగి ఉంటుంది. జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖ నే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. భూమికి సంబంధించిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, ఆర్వార్, అడంగల్, భూమి యెక్క చుట్టూ కొలతలు సంబంధించిన పత్రాలు ధ్రువీకరణ చేస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సేవలందిస్తున్నామన్నారు. పదవి విరమణ పొందిన రెవెన్యూ అధికారులు తమ అనుభవాలను, సందేశాలను రైతులకు, ఇప్పటి రెవెన్యూ సిబ్బందిలకు తెలియజేశారు. అనంతరం రెవెన్యూ శాఖలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు మరియు పదవీ విరమణ పొందిన అధికారులకు సబ్ కలెక్టర్ సన్మానించి ప్రశంసపత్రాలను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి సి ఆర్ శేషయ్య, తహసీల్దార్ హసీనా సుల్తానా, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్ వేణు సూర్య, ఉప తాసిల్దారులు రామేశ్వర్ రెడ్డి, వలి భాష, పెద్దయ్య, దీపా, కౌసర్ భాను, వినీత్ మరియు రిటైర్డ్ రెవెన్యూ అధికారులు తహసిల్దార్ ఈరన్న, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సీనియర్ నాయకులు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన ముళ్ళ పొదలు ప్రయాణం సాగేదెలా..!

విశాలాంధ-హొళగుంద : హెబ్బటం వయా పెద్దగోనెహాల్, ఎండి హళ్లి, ఇంగల ద హాల్ వరకు వెళ్లే రోడ్డు ఇరువైపులా కంపులు విపరీతంగా పెరిగి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఆరోపించారు. వర్షానికి ముళ్ళ చెట్లు రోడ్డుకు అడ్డంగా పడి ఇబ్బంది కలిగిస్తున్న సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు అని వాపోయారు. రోడ్డుకు కప్ప చెట్లు విపరీతంగా పెరిగి అడ్డంగా రావడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయ ని అలాగే కంపచెట్లు వాహనాలకు తగిలి రక్తగాయాలైతున్నాయ ని బట్టలు చిరిగిపోతున్నానీ ప్రజలు పేర్కొన్నారు. పెద్దగోని హాల్ మలుపు వద్ద చెట్లు విపరీతంగా పెరిగి రోడ్డు కనబడకుండా పోయిందని ప్రజలు పేర్కొన్నారు రాత్రివేళల్లో రోడ్డుపై ప్రయాణించాలంటే కష్టంగ ఉన్నదని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించి రాకపోకలకు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

విద్యావంతులైన యువత మాయ మాటలకు మోసపోకండి..!

విశాలాంధ్ర-చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న యువతి యువకులు మాయమాటలకు మోసపోకండి. ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో గ్రామీణ ప్రాంతాలలోనే చోటామోటా నాయకులు చదువుకున్న యువతీ యువకులకు మాయ మాటలు చెప్పి మీకు గ్రామంలో వాలంటరీ ఉద్యోగం ఇప్పిస్తానని, గ్రామ ప్రజలకు వృద్ధాప్య, వితంతు, వికలాంగు, వివిధ పింఛన్లు మంజూరు చేయిస్తామంటూ మాయ మాటలతో సొమ్ము చేసుకునేందుకు మాయ మాటలు నమ్మబలికి మోసం చేసేందుకు గ్రామాల్లో చోట మోట నాయకులు సిద్ధమయ్యారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గృహ నిర్మాణ పనులు చేపట్టే వారిని గుర్తించి మీకు గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయిస్తామని ఆధార్, రేషన్కార్డులు జిరాక్స్ కాపీలు ఇవ్వండి అంటూ ఇంటికి తెప్పించుకుంటున్న సందర్భాలు లేకపోలేవన్నారు.వాలంటరీ ఉద్యోగం కు రూ. లక్ష, వృద్ధాప్య వికలాంగు వితంతు వివిధ పింఛన్లకు రూ.10 వేలు ప్రభుత్వ గృహాల మంజూరు కొరకు రూ.20 నుండి 30వేల వరకు సమర్పించుకోవాలని ప్రాంతాలలోని చోట మోట నాయకులు వసూళ్లు చేసేందుకు సిద్ధమయ్యారు. కనుక గ్రామీణ ప్రాంతాలలోనే చదువుకున్న యువతి యువకులతో పాటు గ్రామాల ప్రజలు మాయ మాటలను నమ్మి మోసపోకండి. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే పథకాలపై ఎలాంటి ఆదేశాలు జారీ చేయనప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో మాత్రం వచ్చింది మా ప్రభుత్వం మాకు ఆ నాయకుడు తెలుసు ఈ నాయకుడు తెలుసని జరిగేది మాదే అని ప్రచారం చేసుకుంటూ మాయ మాటలతో ప్రజలను నమ్మించి మోసగించేందుకు గ్రామాలలో తయారవుతున్నారు. కనుక గ్రామీణ ప్రాంతాల ప్రజలు మాయ మాటలకు నమ్మి మోసపోకండి.సంబంధిత అధికారులు ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుంది. అప్పటివరకు ఎవరి మాయ మాటలు నమ్మి పలువురు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పంచేంద్రియాల్లో కళ్లు చాలా ప్రధానమైనవి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: పంచేంద్రియాల్లోని అన్ని అవయవాల్లో కళు ప్రధాన పాత్ర పోషిస్తాయని జిల్లా రెవెన్యూ అధికారి కె. మధుసూదన్ రావు పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఆవరణలో శాంతిరాంకంటి ఆసుపత్రి, కెవి.సుబ్బారెడ్డి కళాశాల, రెడ్ క్రాస్ సొసైటీ, లైన్స్ క్లబ్, రామస్వామి ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు మాట్లాడుతూ అన్ని అవయవాల్లో కళ్ల ప్రధాన భూమిక పోషిస్తాయని, పాత్రికేయులు ఖచ్చితమైన సమాచారాన్ని వేగవంతంగా అందజేయడానికి ప్రతిరోజూ కృషి చేయవల్సి ఉంటుందని, అలాంటి తరుణంలో వారు సమాచారాన్ని పంచుకునే చోటే వారికి అవసరమైన కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన కంటి అద్దాలు ఉచితంగా అందజేయడానికి కృషిచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. డా.కెవి.సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధినేత మాట్లాడుతూ ప్రజల మేలు కోసం పాటుపడే పాత్రికేయులు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. డా.శంకర్శర్మ మాట్లాడుతూ పాత్రి కేయుల కోసం తనవంతుగా ఉచితవైద్య శిబిరాలు నిర్వహించి సేవలు అందజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో కెవి.సుబ్బారెడ్డి కళాశాల అధినేత కెవి.సుబ్బారెడ్డి, డాక్టర్ శంకర్ శర్మ, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కె.జి.గంగాధర్ రెడ్డి, ఇంఛార్జి డిఐపిఆర్ఓ దివాకర్ రావు, పాత్రికేయులు మీసాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ జెసిపి సీజ్

విశాలాంధ్ర-జిల్లాపరిషత్తు: పెద్దతుంబళం మండలంలోని దత్తనగిరి సర్వే నంబర్ 188వ దగ్గర అక్రమంగా గ్రావెల్ తోలుతున్నట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్టి.రాజశేఖర్ అన్నారు సంబంధించిన ప్రాంతానికి సబ్ కలెక్టర్తో పాటు సిబ్బంది మైనింగ్ డిపార్ట్మెంట్ ఆర్ఐ రాయల్టీ ఇన్స్పెక్టర్లు తనిఖీలు చేయడం జరిగింది. ఒక ట్రాక్టర్ను జెసిపిని సీల్ చేయడం జరిగింది స్థానిక విచారణలో ఒక రైతు తన సొంత పొలానికి చదును చేసుకోవడానికి శివన్న అనే రైతు ఒక ట్రాక్టర్ను జెసిపిని వాడుతున్నట్లు విచారణ చేయడంతో పంచనామా కండక్ట్ చేసి విచారణ చేసిన శివన్న రైతుకు 5000 రూపాయలు జున్నుమాన విధించడం జరిగిందని ట్రాక్టర్ను జెసిపిని రెడీ చేయడం జరిగిందన్నారు.

17 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-ఆదోని : రాబడిన సమాచారం వరకు జిల్లా ఎస్పీ ఆదోని డిఎస్పి శివ నారాయణస్వామి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించగా 17 మంది పేకాటరాయల్లో అరెస్టు చేయడం జరిగిందని తాలూకా సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదోని మండల పరిధిలోని పెద్ద పెండేకల్లు గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు పట్టణ సిఐలు తేజ మూర్తి, గోపి , నరసింహ రాజు, ఎస్సైలు మధుసూదన్ నరేంద్ర , చిన్న పీరయ్య, శ్రీనివాసులు, ఎర్రి స్వామి తో పాటు సిబ్బంది కలిసి పేకాట స్థావరంపై దాడి చేయగా 17 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.93,530, నాలుగు ద్విచక్ర వాహనాలు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఆరుగురు పారిపోయారని వారిని కూడా పట్టుకుంటామని సీఐ తెలిపారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఇందుమూలముగా కర్నూలు జిల్లా యావన్మందికి తెలయజేయడం ఏమనగా

శ్రీమతి మఠం హేమలతమ్మ W/O కురుసిద్దయ్య ఇంటి నెం.87-1229,(వాటర్ బిల్లు నెం.1016027127, ఇంటి మున్సిపల్ అసెస్మెంట్ నెం.1016023112)

కర్నూలు అనువారు తనకు హక్కు, అనుభవం కలిగిన క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ మరియు లింక్ విక్రయ దస్తావేజు నెంబర్. 8907/2018, మరియు 7830/1993 (కల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కర్నూలు)

తేదీ:20-07-2018 మరియు తేదీ: 20-12-1993న రిజిస్టరు అయిన డాక్యుమెంట్లు..22-04-2024న కర్నూలు నగర శివారులోని రాయలసీమ యూనివర్సిటీ ఎదురుగా గల జిరాక్స్ దుకాణంలో జిరాక్సు తీసుకుని ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్లు పోగొట్టుకున్నారు. కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్స్ దొరికిన వారు మాకు ఇవ్వవలసినదిగా ఈ ప్రకటన చేయడమైనది.

షెడ్యూల్ : కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, కల్లూరు గ్రామం.ప్లాట్ నె.156 (నార్త్) సర్వే నె.715/B, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, వార్డు-87, కల్లూరు,మున్సిపల్ కార్పోరేషన్ పరిధి కర్నూలు.

పూర్తి విస్తీర్ణం:106.6 చ.గ.లు లేదా 2.20 సెంట్లు

J.samudrala Naik,
advocate,B.com,LLB,
Kurnool-518001(A.P)
Cell NO: 73866 85932

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 21, జూన్ 2024

చెట్టు కూలి దెబ్బతిన్న పైపులైను



విశాలాంధ్ర-ఆదోని : పట్టణంలోని బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ నుండి పంపింగ్ ద్వారా రాంజల ఫిల్టరేషన్ ప్లాంటునకు వచ్చే ప్రాంతంలో 600 ఎం ఎం డై పైపులైన్ మీద భారీ చెట్టు కూలడంతో పైప్ లైన్ పూర్తిగా దెబ్బ తినడంతో పట్టణంలో నీటి సరఫరా లో ఆంతర్యం ఏర్పడుతుందని గురువారం మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ చెట్టు కూలడంతో దెబ్బతిన్న పైపులైను మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది చేయడం జరుగుతుందని తెలిపారు. రామజల ఫిల్టర్ రేషన్ ప్లాంట్ నుండి తాగు నీరు సరఫరా అందించే 1వార్డు నుండి 17వ వార్డు వరకు, 27 వ వార్డు నుండి 42 వార్డులలోని ప్రజలకుతాగునీరు అందించే సమయం కన్నా 36 గంటల సమయం ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ విషయాన్ని గమనించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని, హఠాత్తుగా జరిగిన పరిణామంతో ప్రజలకు తాగునీరు అందించే విషయంలో ఆలస్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ అన్నారు.

విద్యతోనే గిరిజనుల అభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: విద్యతోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యం ఇస్తుందని, గిరిజనుల అభివృద్ధికి జిల్లా అధి కారులు, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది అని ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ సభ్యులు వాడిత్య శంకర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం సాయంకాలం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ సభ్యులు వాడిత్య శంకర్ నాయక్ పాత్రికేయుల తో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి గిరిజనులను అభివృద్ధి పదంలో నడిపించడం చేస్తుంది అని అన్నారు. తన జిల్లా పర్యటన సందర్భంగా గిరిజన ప్రజల నుండి కొన్ని విజ్ఞాపనలు వచ్చాయని ముఖ్యంగా జిల్లాలోని గిరిజన సంక్షేమ భవనాలను గురించి, గురుకుల పాఠశాల గురించి, మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల గ్రామాలలో ప్రాథమిక మౌలిక వసతులను గురించి వచ్చియని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గిరిజనులకు సొంత స్కూల్ భవనాలు, హాస్టల్లో భవనాలు ఇంకా అవసరం ఉన్నదని వాటిని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ఉమ్మడి జిల్లాలో చాలామంది గిరిజనుల పిల్లలు డిగ్రీ స్థాయి వరకు చేరుకోలేకపోతున్నారని కావున ఆ పిల్లలందరినీ డిగ్రీ స్థాయి వరకు చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని, ఉమ్మడి జిల్లాలో ఆరోగ్యపరంగా గిరిజనుల అవసరాల రీత్యా వారికి గ్రామాల్లో సౌకర్యాలు ఇంకా మెరుగుపరచాలని, ఉమ్మడి జిల్లా లో ప్రభుత్వ కార్యాలయాల లో గిరిజనులకు సంబంధించిన బ్యాక్ లాగ్ పదవుల ఖాళీలు చాలా ఉన్నవి వాటిని వెంటనే భర్తీ చేయవలసిందిగా, వారికి రావలసిన ప్రమోషన్లు వచ్చేల చర్యలు తీసుకోవాల్సిందిగా, గిరిజన గ్రామాలలో ఉపాధి హామీ పనులు పక్కగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములపై వారికి హక్కు కల్పించాలని గిరిజనులు కోరుకుంటున్నారని తెలిపారు. కమిటీ సభ్యునిగా నాకు అందిన గిరిజనుల విజ్ఞాపనలను కలెక్టర్, ఎస్టి కమిషన్, రాష్ట్ర ప్రభుత్వము మరియు గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశానికి గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కూడా పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు చెంచు గిరిజనులకు అందేట్లు చూడాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : సంక్షేమ ఫలాలు చెంచు గిరిజనులకు అందేటట్లు చూడాలని గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు జవహర్ నాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షులు జవహర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని, మూతపడిన గిరిజన పాఠశాలను తెరిపించాలని, శ్రీశైలం ఐటీడీఏ కార్యాలయం ప్రక్షాళన చేసి, అవినీతి అధికారులను సాగనంపాలని, సంక్షేమ ఫలాలు చెంచు గిరిజనులకు సక్రమంగా అందేటట్లు చూడాలని ఎమ్మెల్యేను వారు కోరారు. రాంబాలాజీ నాయక్, పుల్లన్న, వెంకటేశ్వర్లు, హనుమంతు నాయక్, శ్రీను పాల్గొన్నారు.

ఎంపీఈవోలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-హొళగుంద : రాష్ట్రంలో పనిచేస్తున్న ఎంపీ ఈవోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆలూరు డివిజన్ ఎంపీఈఓల సంఘం అధ్యక్షుడు నరసింహులు డిమాండ్ చేశారు. హొళగుంద లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హాయంలో ఎంపీ ఈవోలను డిస్టిక్ సెలక్షన్ కమిటీ రోస్టర్ ఎంపిక విధానంలో ఉద్యోగం కల్పించాలన్నారు. అయితే చాలీచాలని జీతాలతో ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్నామని ఆరోపించారు. ప్రభుత్వం పనులను ఏది చెప్పినా తూచా తప్పకుండా ఫీల్డ్ లోకి వెళ్లి పాములు చేసి విజయవంతం చేశామని అయితే తమకు తగిన ఫలితం దక్కడం లేదని వాపోయారు. వైసీపీ ప్రభుత్వంలో సచివాలయం సిబ్బందికి 32 వేల రూపాయలు జీతం కల్పిస్తే తమకు కేవలం రూ.10వేలు ఇచ్చారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో తమకు ఉద్యోగం ఇచ్చి అండగా నిలిచాడ ని ఎంపీ ఈవోలకు రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై కోటి ఆశలతో ఎదురు చూస్తున్నామని భవిష్యత్తులో ఏం దొరుకుతుందని ఆశతో ఉన్నామని ఉన్నారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వీరభద్ర గౌడ, జిల్లా కలెక్టర్, జె డి ఏ, ఏడీఏలు చర్యలు తీసుకుని రెగ్యులర్ ఉద్యోగాలు చేయాలని కోరారు.

టీడీపీ ప్రభుత్వం విద్య, వైద్యంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-నంద్యాల : ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మౌలానా అబ్దుల్‌సలాం పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రభవిష్యత్తు కొరకు విద్య, వైద్యంపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని, మానవుడు విద్య నేర్చుకుంటే తన అవసరాల కొరకు కష్టపడి తన అవసరాలు తీర్చుకోగలడన్నారు. చంద్రబాబు నాయుడు సుపరిపాలన ఉమ్మడిఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పరిచయమేనని, జగన్మోహన్ రెడ్డి తనస్వార్థం కోసం రాజ్యాధికారానికి ఉపయోగించుకున్నాడు తప్ప ప్రజలు కొరకు కష్టపడలేదని అందుకే ఓడిపోయారని ఆరోపించారు. నారా చంద్రబాబు ప్రజల కొరకు కష్టపడే వ్యక్తి అని ఆయనకు సూపర్ సిక్స్ పథకాలతో గెలిపించడం జరిగిందని, ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని ఆశిస్తూ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రులకు ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉర్దూ భాషను అమలు చేయాలంటూ మంత్రికి వినతి

విశాలాంధ్ర-నంద్యాల : ఆల్ ఇండియా మజ్లిస్ ఎ-ఇతేహదుల్ ముస్లిమీన్ (ఎఐఎంఐఎం) తరపున నుంచి రాష్ట్రన్యాయ శాఖ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పార్టీ ఇంచార్జి అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉర్దూ రెండవ భాషగా చేసిన విషయం మనందరికీ తెలిసిందే అని, కానీ రాష్ట్రములోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై శాసన సభ్యుల బోర్డులపై అలాగే రాష్ట్ర మంత్రుల పేర్ల బోర్డులపై, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పేర్ల మీద లేని ఎడల ఉర్దూ భాషలో కూడా పేర్లు ను పెట్టాలని అని ఎంఐఎం తరుపున నంద్యాల పార్టీ తరపున కోరడం జరిగిందని, దానితో పాటు రెండవ భాషా అయిన ఉర్దుని కూడా ప్రోత్సహించవలసిందిగా, అభివృద్ధి చేసే విధంగా చూడాలని కోరడం జరిగిందని నంద్యాల పార్టీ ఇంచార్జి అక్బర్ హుస్సేన్ తెలిపారు. ఈ విషయాన్ని విన్న మంత్రి ఫరూఖ్ దీనిపై సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు చెరవేస్తానని, అలానే దీని ప్రస్తావన శాసనసభలో కూడా పెడతారని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కరిముల్ల, సమీర్, ఆయుబ్, ఇబ్రహీం, భాష, సమీర్ మోడల్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోబేటి బచావో బేటిపడావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 8,9 వ తరగతి చదువుతున్న బాలికలకు విద్య మరియు క్రీడల యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ మాట్లాడుతూ మహిళలు విద్యాభ్యాసంలోనూ క్రీడారంగంలోనూ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లోనూ రాణించేందుకు ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. పదవ తరగతి చదివిన బాలికలను ఉన్నత చదువులు చదివించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రధాన రహదారి పై ర్యాలీ నిర్వహించారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు వంటిదని ప్రతి బాలిక విద్యాభ్యాసాన్ని మధ్యలో ఆపివేయకుండా ఉన్నత చదువులు చదివి ఉత్తమ కొలువులు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు వసుంధరదేవి, శారద, ఉమా, రాజేశ్వరి, సుబ్బమ్మ ఇతర అంగన్వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవిన్యూ సేవలు కీలకం

విశాలాంధ్ర-ఆస్పరి : ప్రజా జీవితంలో రెవెన్యూ సేవలు చాలా కీలకమని తాసిల్దార్ ఈరమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఈరమ్మ మాట్లాడుతూ బ్రిటిష్‌కాలం మునుపు నుండే రెవెన్యూ శాఖ పుట్టుకొచ్చిందన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి కార్యక్రమానికి రెవెన్యూ శాఖతో ప్రతి వ్యక్తికి పుట్టుక నుండి మరణం వరకు రెవెన్యూ శాఖతో అనుసంధానం కలిగి ఉంటుందన్నారు. జనన, కుల, ఆదాయ, మరణ ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ శాఖ ద్వారానే పొందాల్సి ఉంటుందన్నారు.

టిడ్కో గృహాల పరిశీలించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-నంద్యాల : నంద్యాలలో తెలుగుదేశం ప్రభుత్వం కట్టించిన 13 వేల టిడ్కో గృహాలను గురువారం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరిశీలించారు. పేదల సొంతింటి కల కోసం కట్టించిన ఆ గృహాలు ఇప్పుడు శిధిలావస్థలో ఉండటాన్ని చూసి ఫిరోజ్ చలించిపోయారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ 2017లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు నంద్యాల పట్టణంలోని యస్ఆర్బీసీ కాలనీ %ఌ% వైస్సార్ నగర్ అయ్యాలూరు గ్రామం వద్ద 13 వేల గృహాలను నిర్మాణం పూర్తి చేసి పేద ప్రజలకు ఇంటి పట్టాలు సైతం ఇవ్వడం జరిగిందని, ఈ వైసీపీ ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వానికి పేరు రాకూడదని గత ఐదేళ్లుగా ఆ ఇండ్ల పట్టాలను పక్కన పెట్టేసి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించకుండా తమ పార్టీ రంగులను వేసి కాలయాపన చేస్తూ పేద ప్రజలను హింసించిందన్నారు. ప్రజలతో పిల్లాపాపలతో వెల్లివిరసాల్సిన ఈ ఏరియా ఇప్పుడు కంప చెట్లతో, మురుకు నీటితో నిండిపోయి, భవంతులు మరమ్మత్తులు చేయకపోవడంతో శిదిలావస్థలో ఉందని, ఈ 13 వేల గృహాలకు కనీసం కరెంట్, మంచి నీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యాన్ని కల్పించకుండా గత ఐదేళ్లుగా సండే ఎమ్మెల్యేగా పేరుగాంచిన శిల్పా రవి చోద్యం చూస్తూ గడిపారని ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న 50 కుటుంబాలు ప్రజలు తమకు సరైన నీటి సదుపాయం లేకపోవడంతో వారికీ చర్మ వ్యాధులు రావడం తరుచూ అనారోగ్యానికి గురవుతున్నామని తెలిపడంతో వెంటనే ఫిరోజ్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్, కౌన్సిలర్ నాగార్జున, మామిడి నాగరాజు, దేరెడ్డి శివ నాగిరెడ్డి, బుగ్గ రాముడు, కేఎల్ దిలీప్ రెడ్డి, మరాఠీ సూరి, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు బడిబాట బంగారుబాట

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జే ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి బడిలో చేర్పిద్దాం అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసదస్సు ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ పిల్లలకు బడిబాటనే బంగారు బాటని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించాలని వివరించారు. పిల్లలకు విద్య నేర్పితే ఆస్తి ఇచ్చిన దానికంటే ఎక్కువ అని ఆయన అన్నారు. హెచ్ఎం శ్రీనివాసులు ఉపాధ్యాయుడు మదన గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని విద్యార్థుల కోసమే మేము ఉన్నాం అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాజు, మద్దయ్య తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాలంటీర్లను తిరిగి విధులలోనికి తీసుకోవాలి

విశాలాంధ్ర-పాములపాడు : మండలంలోని వాడాల గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామ వాలంటీర్లు బి.మనోహర్, ఎం.శ్రీనివాసులు, బి.రామకృష్ణుడు, ఎస్.కరిముల్లా, జి.నాగేశ్వరరావు, బి.వేణు, ఆర్. రమాదేవి, కే.లలితమ్మ, యన్.సరళ, ఎం.ఆదిలక్ష్మి, వి.రాజమణి కలిసి గురువారం ఎంపీడీవో కార్యాలయలనీ ఏవో జీ.కరుణాసాగర్‌కు వినతిపత్రం అందజేశారుజ ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు నిస్పక్షపాతంగా విధులు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయంలో నాయకుల ఒత్తిడికారణంగా వాలంటరీ జాబ్ కు రాజీనామా చేయడం జరిగిందన్నారు, తిరిగి మమ్మల్ని విధుల్లోకి తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నామన్నారు.

రైతులతో ముఖాముఖి నిర్వహించిన కేంద్ర బృంద అధికారులు

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండల పరిధిలోని భీమునిపాడులో గురువారం కేంద్ర బృందం పర్యటించారు. అనంతరం రైతులతో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండిచర్ సంచాలకులు చిన్మయ గాట్మెర్, తాగు నీరు పారిశుద్ధ్య శాఖా డిప్యూటీ సంచాలకులు ఆశిస్ పాండే, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అరవింద కుమార్ సోనీ, ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందానికి రైతులు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులు పంట నష్టపరిహారాన్ని 4 వేల నుండి ఎకరాకు పదివేల దాకా పెంచవలనని కరువు బృందాన్ని కోరారు. అలాగే కరువులో సెనగ జొన్న పంటల దిగుబడి 75% వరకు తగ్గిపోయి ఉన్నందున సాగుచేసిన ప్రతి ఎకరాకు భీమా సదుపాయం ద్వారా ఆదుకోవాలని తెలియజేశారు. 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు డ్రిప్పు స్పిన్లర్స్ పైపులు సప్లై చేయవలసిందిగా తెలిపారు. అలాగే పంట నష్టపరిహారాన్ని రెండు హెక్టార్ల నుండి 4 హెక్టార్ల వరకు పెంచవలసిందిగా రైతులు విజ్ఞప్తి చేసినారు. తదుపరి కేంద్ర బృందం అధికారులు ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రైతులకు తెలియజేసినారు. మండల వ్యవసాయ అధికారి నిరంజన్ ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ మురళి కృష్ణ, కోయిలకుంట్ల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు, 12 కరువు మండలాల వ్యవసాయ అధికారులు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, డాట్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కోఆర్డినేటర్ రామకృష్ణారావు వివిధ శాఖల అధికారులు, మండల వ్యవసాయ అధికారి నిరంజన్, తాసిల్దార్ జయప్రకాష్, ఎంపీడీవో సయ్యద్ ఉనీసా, ఈ ఓ ఆర్ డి రాధిక, పశు వైద్య అధికారి వీరబ్రహ్మంమండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

దొర్నిపాడు మండలంలో కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : రబి సీజన్ 2023-24 సంవత్సరమునకు సంబంధించి కరువు పరిస్థితులను తెలుసుకొనుట కొరకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటర్ మినిస్ట్రీరియల్ సభ్యులు విస్తృతంగా పర్యటించారు. గురువారం దొర్నిపాడు మండలంలోని వెలుగు ఆఫీస్ నందు నిర్వహించిన సమావేశంలో కేంద్ర సభ్యుల బృందం ఫోటో ఎగ్జిబిషన్ ని చూసి రైతుల తో మాట్లాడారు. కరువు పరిస్థితులు ఏర్పడిన దానికి గల కారణాలు, కాలువకి నీటి లభ్యత, శనగ, జొన్న, మినుము తదితర పంటల యొక్క దిగుబడిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులు యొక్క సందేహాలు సూచనలను, వినతులు స్వీకరించారు. వ్యవసాయ అధికారి సునీత మాట్లాడుతూ మండలంలో రబి 2023-2024కు గాను 3,156 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందన్నారు. ఈసమావేశంలో జెసి రాహుల్ కుమార్ రెడ్డి, ఇంటర్ మినిస్ట్రీరియల్ అధికారులు, డిపార్ట్మెంట్ఆఫ్ ఎక్స్పెండిచర్ సంచాలకులు చిన్మయగాట్మెర్, తాగునీరు పారిశుద్ధ్యశాఖ డిప్యూటీ సంచాలకులు ఆశిస్ పాండే, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అరవింద కుమార్ సోనీ, డిఏవో మురళీకృష్ణ, డిహెచ్ఓ నాగరాజు, ఏడిఏ సుధాకర్, ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సుప్రియ, వెటర్నరీ డాక్టర్ జనార్ధనుడు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతర సేవలో రెవెన్యూ శాఖ- డిప్యూటీ తహసిల్దార్

విశాలాంధ్ర-అవుకు: రైతులు, ప్రజల నిరంతర సేవలో రెవెన్యూ శాఖ ముందు ఉంటుంది అని డిప్యూటీ తహసిల్దార్ పోతుల ప్రసాద్ బాబు అన్నారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పోతుల ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ తాసిల్దార్ పోతుల ప్రసాద్ బాబు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.

శిరివెళ్ల : ప్రజాస్వామ్యంలో రెవెన్యూ సేవలు ఎంతో కీలకమైనవని గ్రామ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ మండల అధ్యక్షులు శిరివెళ్ల వీఆర్వో భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుచరిత హాజరయ్యారు. నాటి నుండి నేటి వరకు రెవెన్యూ శాఖ సేవలు అందిస్తున్నదన్నారు.

ఘనంగా రెవిన్యూ డే వేడుకలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం రెవిన్యూ డే వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 81 ద్వారా ప్రతి సంవత్సరము జూన్ 20 వ తేదీన రెవిన్యూ డే వేడుకలను నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన అన్నారు. వాటిలో భాగంగానె రెవెన్యూ డే వేడుకలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వానికీ ప్రజలకు వారధిగా ఉంటూ భూములకు సంబంధించిన అంశాలు, ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జననం నుండి మరణం వరకు అనేక రకాలుగా కాకుండా ఎన్నో రకాల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేది కేవలం ఒక రెవెన్యూ శాఖ మాత్రమే అని ఆయన తెలిపారు. శాంతి భద్రతలు, అత్యవసర ఆప త్కాలలో ప్రజలకు సేవ చేయడం, వివిధ రకాల ధృవ పత్రాల మంజూరు వంటి సేవలు రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్నాయి ఆయన అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే శాఖ రెవెన్యూ శాఖ అని వారు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి రెవెన్యూ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డిప్యూటి తహశీల్దార్లు చంద్ర శేఖర్, నాగన్న, ఆర్ ఐ ఓ రంగారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఉమాదేవి, వీఆర్వోలు ప్రవీణ్ కుమార్ బాలకృష్ణ, సాయిబాబా, అల్లావుద్దీన్, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, తలార్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల రైతులు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలి

విశాలాంధ్ర-చిప్పగిరి: బెల్డోన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతులు సభ్యత్వమును రెన్యువల్ చేసుకోవాలని సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి హరికృష్ణ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి లోనే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు పాత్రికేయుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్డోన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు రుణాలు పొందిన ప్రతి ఒక రైతు వారి సభ్యత్వాన్ని తీసుకోవాలని తెలియజేశారు. రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. రుణాలు పొందిన రైతులు సభ్యత్వాలు యధావిధిగా ఉండాలంటే తక్షణమే రైతుకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంకు పాసు పుస్తకము, ఆధార్ కార్డు, పాన్ కార్డు తో పాటు రెండు పాస్ ఫోటో సైజు ఫోటోలు సహకార సంఘం సిబ్బందికి అందజేయాలని సూచించారు. సభ్యత్వము రెన్యువల్ చేసుకోలేని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కొరకు అందించే సబ్సిడీలు వర్తించవని కనుక ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

రెవిన్యూ సేవలు కీలకం

విశాలాంధ్ర-ఆస్పరి : ప్రజా జీవితంలో రెవెన్యూ సేవలు చాలా కీలకమని తాసిల్దార్ ఈరమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఈరమ్మ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం మునుపు నుండే రెవెన్యూ శాఖ పుట్టుకొచ్చిందన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి కార్యక్రమానికి రెవెన్యూ శాఖతో ప్రతి వ్యక్తికి పుట్టుక నుండి మరణం వరకు రెవెన్యూ శాఖతో అనుసంధానం కలిగి ఉంటుందన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖ ద్వారానే పొందాల్సి ఉంటుందన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, ఆర్వార్, అడంగల్, భూమి యొక్క చుట్టూ కొలతలు సంబంధించిన పత్రాలు ధ్రువీకరణ చేస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సేవలందిస్తున్నామన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలకమైందని, రెవిన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గాయత్రి, ఆర్.ఐ భీమేష్, సీనియర్ అసిస్టెంట్ రంగస్వామి, మండల సర్వేయర్ మంజు భార్గవి, ఏఎస్ఓ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ నబి రసూల్, మండల వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూరు : మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలకమైనదని తహసిల్దార్ చంద్రశేఖరయ్య పేర్కొన్నారు. గురువారం కార్యాలయ ఆవరణంలో రిటైర్డ్ రెవెన్యూ అధికారులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది, ఆర్ ఐ బసవన్న గౌడ్ అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి కార్యక్రమానికి రెవెన్యూ శాఖతో ప్రతి వ్యక్తికి పుట్టుక నుండి మరణం వరకు రెవెన్యూ శాఖతో అనుసంధానం కలిగి ఉంటుంది. జనన ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖనే మంజూరు చేసేదన్నారు. భూమికి సంబంధించిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, చుట్టూ కొలతలు సంబంధించిన పత్రాలు ధ్రువీకరణ చేస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సేవలందిస్తున్నామన్నారు. పదవి విరమణ పొందిన రెవెన్యూ అధికారులు తమ అనుభవాలను, సందేశాలను రైతులకు, ఇప్పటి రెవెన్యూ సిబ్బందిలకు తెలియజేశారు. అనంతర పదవి విరమణ పొందిన అధికారులు మహారుద్ర గౌడ్, మాదన్న, ఉచీరప్ప, ఈరన్న కు తహసిల్దార్ చంద్రశేఖరయ్య సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యాలయపు సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు, రవి, నాగరాజు, అమ్రేష్ రెడ్డి, మహేంద్ర, రుద్ర గౌడ్ గ్రామ సేవకులు తిమ్మప్ప, వీరేష్, నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : ప్రజలకు సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ పాత్ర ఎంతో కీలకమని తహసిల్దార్ సునీతబాయి అన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఆమె ఆధ్వర్యంలో వీఆర్వోలు, నాయకులు 250వ రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ సిబ్బంది తహసిల్దార్ సునీత బాయి ని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాటాడుతూ ప్రజలకు రైతులకు సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. పుట్టిన ప్రతి వ్యక్తికి రెవెన్యూ శాఖతో అనుబంధం ఉంటుందని ఏదో రూపంలో సేవ పొందుతాడన్నారు. భూ సంబంధ వ్యవహారాలతో పాటు కుల ఆదాయ నివాస ఇతర ధ్రువీకరణ పత్రాల అందించడంలో రెవెన్యూ శాఖ ఎంతో కీలకమన్నారు. ఏఎస్ఓ భాస్కర్‌రెడ్డి, వీఆర్వోలు నారాయణరెడ్డి, సత్య నారాయణ, గూడుబాయ్, రామసుబ్బయ్య, భార్గవి, టీడీపీనాయకులు కోటపాడు శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ సీతారామయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.